Regd No. $\frac{R. 43}{M. 3813}$

విడిపత్రికం ౧-౯

103913

మాగ్రంధాలు
ఉచ్ఛల విషారము
వెల ౨ అణాలు.
౫ రూపాయాఖ్యాన ము
వెల ౮ అణాలు.
గోలకొండ పత్రికాలయం.

గోలకొండపత్రిక

హిందువుల
పండుగలు
కొలది ప్రతులే
మిగిలినవి.
మరల అచ్చుకాదు.
వెల రూ. ౧ మాత్రమే.
గోలకొండ పత్రికాలయం

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ శా. శ. ౧౮౬౫ స్వభాను ఆషాఢ బ॥ ౧౦ (౧౯-౭-౧౯౪౩) సోమవారము ● సంచిక ౫౩

సిసిలీనుండి జర్మనుపక్ష సేనల పలాయనము

సిసిలీ ప్రధాన నగరము అమెరికనుల వశమగుట

ఈ జులై ౧౦, ౧౧, ౧౨, ౧౩, ౧౪ తేదులలో అనేక కేంద్రములనుండి వచ్చిన యుద్ధసమాచారము లనింపవలో క్రమము నిక్కడచేసెదము.

సిసిలీ

సిసిలీలో పయాజాఅర్మీనియానుండి కనడా వారిసేనలును, కాల్తానిసెట్టానుండి అమెరికా వారి సేనలును ఉత్తరముగాపోయి జులై ౧౦ తేదినయన్నా పట్టణమునాక్రమించినవి. యన్నాఅనునది ఉత్తర దక్షిణములకును ప్రాక్పశ్చిమములకును పోవురో డ్లలకూడ స్థానము ఇక్కడినుండి అమెరికనుసే నలును, కనడావారిసేనలును ఉత్తరముగా పోయి నవి. తర్వాత అమెరికనులసేనలు కాస్టిల్ వెం ట్రానోను స్కియాకా, కాంటూకాటిరీనా రామా [illegible] నొన్ని ఇతరపట్టణములనుఆ క్రమించినవి. ౧౩వ తేదిన ఉదయము అమెరికనుసేన లు సిసిలీ ఉత్తరమునందు పాలెర్మో అను గొప్పఓడ [illegible]మును ఆక్రమించినవి.

సిసిలీలో తూర్పుభాగమందు బ్రిటిషుసేనలు జులై ౧౦ తేదినాటికే కాటేనియా పట్టణమునకు రెం డుమైళ్ళదూరమునకు చేరికాటేనియాపై దాన మునకు సమమటునుండు కొంపలకొ[illegible] జర్మను సైనిక శ్రేణులపై పోరాటముచేసి జులై ౧౩ తేదిన ముఖ్యములైన రక్షణమార్గములను దింపినవి.

[illegible] విమానాలను బ్రిటిషువారివిమా నాలును పరుశీలన చేయగ జర్మనుపక్ష సేనలు ఈ [illegible]ముగా మెసీనాపైపుపోవుచున్నట్లుకనపడెనట. ఒకవిదేశీయ పత్రికలో జర్మనుపక్ష సేనలు అసలు సిసిలీనుండియే లేచిపోవుచున్నట్లు చెప్పబడినవి. కాని రూటరుసంస్థ వార్తలో జర్మనులు కాటే నియాలో ఇంకను, సహాయసేనలను చేర్చినట్లుచెప్ప బడినది. యట్నా పర్వతోపమునను, సముద్రమున కునుమధ్యజర్మనులు గొప్పసేనను చేర్చిపోరాడు టకు యత్నించిరని కూడ ఆరూటరు వార్తలో చెప్పబడినది. కానికాటేనియాలో జర్మనుల హా [illegible] సిసిలీనుండి పారిపోవుటకు సమ యము సంపాదించుకొనుటకై బ్రిటిషుమిత్రమండ లిసేనల పురోగమనము ఆలస్యము చేయుటకైన దియు, తనసహాయసేనలు వచ్చునంతవరకు కని పెట్టియుండుటకైనదియు తెలియుటలేదనిరూ టరు ప్రతినిధి అనుచున్నాడు. ఇప్పటికిని ఇటలీ — జ ర్మనుపక్షవారిబలము ఎక్కువగానే ఉండవచ్చు నట కానిఇప్పుడు పోరాటమునకు వారుఇష్టపడు చుండుటలేదని రూటరు విలేఖరిఅనుచున్నాడు.

ఇంతకును మొత్తముమీద ఇపుడు సిసిలీలో ఈ — న్య మందు కొద్ది మూల భాగము తప్పతక్కినదంతయు బ్రిటిషుమిత్రమండలివారి వ శమైనది. జర్మను పక్షమువారి వశములోనుండు వి మానాశ్రయములలో ప్రతిరెండు బ్రిటిషుపక్షము వారివశమైనవి. జర్మనుపక్ష సేనలు విమానాలుదిగు టకు తగినచోటులుకూడని కొండలప్రదేశములోనికి బ్రిటిషుపక్షమువారిచే నెట్టివేయబడుచున్నవి. బ్రి టిషుపక్షమువారు దక్షిణఇటలీలోనివిమానాశ్రయ ములమీదికి విమానాలతోపోయి సుళువుగాదా డులను సాగించగలిగినంతదూరములోకి చేరువనై నారు.

అమెరికనులు పాలెర్మోను ఆక్రమించుటవల్ల ౮౦౦౦౦మంది జర్మనుపక్ష సైనికులు మట్టిలో చి క్కుకొనిపోయినట్లు చెప్పబడుచున్నది. జులై ౧౧ తేదినాటికి అమెరికనులసేనలును కనడియనులసేన లును, ఖైదుచేసిన జర్మనుపక్షసైనికులసంఖ్య ౮౦౦౦ కైనది. కనీసము ౧౦౦టాంకులు ౫౦౦ ఆర్టిలరీఖండ ములుకూడ అమెరికనుసేనవశమైనదట. జర్మను పక్షమువారివి ౧౦౦ విమానాలు నాశముచేయబడి నవి. ఇంతవరకు మిత్రమండలివారలకు చిక్కినఖైదీ లలో ఎక్కువమంది ఇటాలీయులే అయియున్నా రు. ఇటాలీయసేనలు వందలకొలదిగా మిత్రమండ లివారలకు లొంగిపోవుచున్నవి.

బ్రిటిషువారినౌకలు ఈఆయిదారు రోజులలో కాటేనియామీదికిని, కాటేనియానుండి మెసీనా వరకుపోవురోడ్డుమీదికిని ఫిరంగులదెబ్బలను వేసినవి. జులై ౧౧ తేదిఉదయము ఇటలీదక్షిణప్రక్కనున్న డు క్రోటోనుహార్బరుమీదికిని, టారాన్టో నౌకా శ్రయముమీదికిని బ్రిటిషునౌకలు ఫిరంగులనువర్షిం చినవి. బ్రిటిషువిమానాలు ఈనాలుగైదు రోజుల లో కాటేనియానుండిజర్మనుపక్ష సేనలు పారిపో వుటకు లభించేమార్గముందుండు రిన్డాకోమీదను, వై బోవాలెన్షియా, మాన్టెకార్వినో, నేపిల్సు, సార్డిని యాలలోనుండువిమానాశ్రయములమీదను దెబ్బల నువేసినవి.

రోంనగరముపై జులై ౧౦ తేదిరాత్రి బ్రిటిషువిమా నాలు బాంబులువేసినవట. ఇదిరెండవదాడి, మొద టిదాడిజరిగిన ౧౯ తేదినముసోలినిగారు రోంనగర ములో లేకుండిరట. వారుఅప్పుడు ఇటలీ ఉత్తరభా గమందొకచోట హిట్లరుతోకలిసి సిసిలీపై బ్రిటిషు మిత్రమండలివారిదండయాత్రవల్లను రష్యాలోరష్యా నుల క్రొత్తదండయాత్రవల్లను ఏర్పడినపరిస్థితులను గురించి ఆలోచించుకొని ఏవోనిర్ణయములను చేసి కొనుచుండిరట.

రోంనగరము రోమనుకాథలిక్కు క్రైస్తవమ తస్థులజగద్గురువుఅయిన పోపుగారి పీఠముండుచో టు దానిపైదాడిజరుగుటవల్ల పోపుగారి మనస్సుకు కష్టమైనదట. బ్రిటిషుపక్షమువారు రోంనగరము లోని మతసంబంధములైన స్థలములపై బాంబులను వేయవలదని తమవైమానికులకు ఆదేశమునిచ్చియు న్నట్లు తెలిపినారు. దాడి తర్వాత మతసంబంధములైన స్థలములపై విమానాలదాడిజరు గలేదని కూడ ప్రకటించబడినది. కాని ఇటాలీయ వార్తగెజెట్ 'సాక్జాలోరిజ్జో' అనునది చాలాప ట్టుకు నాశమై నష్టమైనదనుచున్నది.

రూజ్వెల్టుగారు జులై ౧౩ తేదిన పత్రికలప్రతినిధు లతో ముచ్చటించుచురోం నగరమునుండి సైనికసం బంధములైన వాటినన్నిటిని తీసివేసినచో దానిజో లికితమమిత్రమండలి వారివిమానాలు రావనితాము ఒకసంవత్సరమునుండి యిటాలీయులకు చెప్పుచు ంటిమనిరి. కానిఇటాలీయులచే ఆపనిచేయించజాలక పోతిమనిరి. ఇప్పటికైనను అట్లుచేసినచో మంచిదని రూజ్వెల్టు గారనిరి.

క్రీటుగవర్నరుకు హెచ్చరిక

బ్రిటిషు, అమెరికను విమానాలు జులై ౧౩ తేది క్రీటుపై బాంబులనువేసినవి. క్రీటులో ౫౦మంది కిఇదివరలో విధించబడిన శిక్షలు అమలుచేయబడిన వనియు, దీనికిప్రతిక్రియత్వరలోనే చేయబడునని యుక్రీటుయొక్క జర్మనుమిలిటరీగవర్నరుకు బ్రిటి షుమిత్రమండలి వారిపక్షమున బ్రాడుకాస్టుచేయ బడినది.

జర్మనుపక్షబలము

ఇటలీలో జర్మనుపక్షము ఇంకను బలిష్ఠమైయు న్నదనియు, కానిఇప్పుడు గట్టిపోరాటము చేయ నిచ్చగించలేదనియు రూటరువార్త.

జులై ౧౦ తేదిన వాషింగ్టను నగరములో అమెరి కాసంయుక్తరాజ్య ప్రభుత్వపు నౌకాశాఖమంత్రి యగుకల్నల్ నాక్సుగారు పత్రికలప్రతినిధుల సమా వేశమందు ఇపుడు మిత్రమండలి వారు జర్మనుపక్షము రక్షణబయటిశ్రేణులను మాత్రమే భేదించియున్నారనియు, యూరపుఖండ పుప్రధానదుర్గములలోకి ఇంకను ప్రవేశించబడ లేదనియు, యూరపుఖండమునుపూర్తిగా ఇంకనుహిట్లరు ఆజ్ఞకులోబడియుండగా, హిట్లరుయొక్క సేనలు ను, ఆయుధాదిసామగ్రియు ఇంకను తరుగుబడకుం డ అట్లేయుండగా హిట్లరునుయుద్ధములో ఓడిం చవచ్చుననుట పూర్తిగాతెలివితక్కువ మాటయని యు, అట్లనిపోనిఆశవల్ల యుద్ధావసరమైనసామా గ్రి ఉత్పత్తి తక్కువయగుచున్నదనియు, సిసిలీకేవ లము వెలుపలిరక్షణదుర్గస్థానములలో నొకటిమా త్రమేయనియు, తొందరగాజర్మనులు ఓడిపోవుద నుట అడియాసయనియు — చెప్పిరి.

పసిఫిక ప్రదేశమందు జపానువారి నౌకాబలవిమా నబలములకంటె అమెరికను మిత్రమండలివారినౌ కాబలవిమానబలములు రెండింతలు ౨ నున్నవనియు నాక్సుగారుచెప్పిరి. ఒకఅమెరికను నౌకాధికారి అదేపత్రికాప్రతినిధుల సమావేశములో జపాను తోయుద్ధము ౧౯౪౯వరకు జరుగగలదను అంచ నాతో అమెరికనులుసన్నాహములను చేసికొను చున్నట్లుచెప్పిరి.

భారతీయ పరిస్థితిచే బ్రిటీషు పాదిరీల ఆందోళన

భారతదేశంలోఉండి క్రైస్తవప్రచారముచేయు చున్న బ్రిటిషుపాదిరీలు అనేకులు సంతకముచేసి భారతదేశమందలి అన్నిపక్షములవారలకును కొం టనే ను పరిష్కారముచేసుకొనుటకై అందరు కలిసి క్రొత్తప్రయత్నమునొకదానిని చేయవలెనను విజ్ఞప్తిని సమసంతకములతో ప్రకటించినారు. మ రియు వీరలు దౌర్జన్యసంబంధములైన నేరములను చేయని రాజకీయఖైదీలనందరిని వదలిపెట్టవలసిన దని ఇండియాప్రభుత్వమువారికిని విన్నవించినారు—

... ...

బ్రిటిషుచర్చిల కౌన్సిలువారు ఇండియాలోని నేషనల్ క్రిశ్చియన్ కౌన్సిల్ వారికి "మేమునుమా దేశీయులమును" సంపూర్ణ స్వపరిపాలనము నీయ గల రాజ్యాంగమును ఇచ్చెదమని ఒకసంవత్సరము క్రిందచేసిన వాగ్దానమునను "మేమును మాదేశీయు లమును సంపూర్ణముగా బద్ధులమని భావించుచు న్నాము" అని ఒకసందేశమును పంపించినారు. "మన ప్రజలను చీలదీయుచున్న అపనమ్మకమును తొల గించుటను భారతదేశములోమీరును మావలెనె యత్నించగలరని మేమునమ్ముచున్నాము" అనుసందే శములో పేర్కొనబడినది.

— —

అట్లాంటిక్ చార్టరును గూర్చి చర్చిలుగారు

బ్రిటిషుపార్లమెంటు కామన్సుసభలో జులై ౧౪ తేదిన ఒకసభ్యుడొకసూచనచేసెను— అదేమన గా అమెరికాసంయుక్తరాజ్యము వారిశాసనసభ యగు కాంగ్రెసుఅట్లాంటిక్ చార్టరును బలపరచ లేదు, ఆచార్టరులోని కొన్నివిషయములు శాంతి షరతులనుపరిష్కారము చేయువిషయములో సం యుక్తజాతులస్వాతంత్ర్యమును ఎక్కువగాఆటం కపరచగలవని భయమున్నది, కాబట్టి చర్చిలు గారువెంటనే ఆచార్టరులో సవరణ చేయించుట కై రాయబారములు సాగించవలెను—అని ౧౦ దుకు చర్చిలు గారు 'అట్లుచేసేదిలేదు' అని చెప్పిరి.

ఆచార్టరులోని మొదటిరెండు నిబంధనలును శాంతిసంధినిగూర్చి చర్చించుసమయము వచ్చినపు డు మిత్రమండలిరాజ్యములకు ఒకవిధముగ చాల నష్టమునుకలిగించువిధమున ఆరాజ్యములను బంధిం చుచున్నవని ఒకసభ్యుడుసూచించగా, చర్చిలు గా రు "అంతకంటెమించిన పెద్దకష్టములుమనకున్నవి" అనిచెప్పిరి.

పురోగమనమునందు మనకందరికిని మార్గదర్శ కములైన కొన్నిసాధారణసిద్ధాంతములు ఆచార్టరు లోనిబద్ధములైయున్నవని చర్చిలు గారుచెప్పిరి. ఆ చార్టరును అట్లాంటికుసముద్రమునకు ఇటున్నవారు గాని అటున్నవారుగాని శాసనసభలలో బలపరచి నట్లు తీర్మానించవలసిన అవసరములేదని చర్చిలు గారు చెప్పిరి.

— —

గోలకొండ పత్రిక

స్వభాను నం॥ ఆషాఢ బ॥ ౧౦ సోమవారము

క్షామ కేంద్రము

వెనుకటి నుండి నిజాం రాష్ట్రములో వర్షం తక్కువగా ఎచ్చట కురియును? [illegible] జిల్లాలో. కరువు వుంటుంది. నీటి కొరత ఏర్పడి పంటలకు ఉపద్రవము ఎక్కువగా ఏ జిల్లాలో ఉంటుంది? ఈ ప్రశ్నకు "రాయచూరు జిల్లా" అని ప్రత్యుత్తరము లభించుచున్నది.

ఇట్లున్నా పన్నుల భారమేమైనా తక్కువగా ఉన్నదా? మొత్తము రాష్ట్రములోని చిన్న తాలూకా యేది? అది రాయచూరు జిల్లాలోని ఆలంపూరు తాలూకా [illegible] మొత్తము రాష్ట్రములో అత్యధికమగు పన్ను చెల్లించు తాలూకా యేది? అది అలంపూరు తాలూకాయే? అది రాయచూరు జిల్లాలోనిది. రాయచూరు జిల్లాలోని ఇతర తాలూకాలనుంచి కూడా పన్ను బాగా వసూలగుచున్నది. రాయచూరు జిల్లాను రాయచూరు దోఅబ్ (ద్వీపము) [illegible] [illegible] సీమ అని ఇంగ్లీషు [illegible] కృష్ణా, తుంగభద్రానదుల మధ్యనుండు నట్టిదైనను నీటి కైభంగపడునట్టి జిల్లా యయ్యెను. పైగా క్షామ కేంద్రమయ్యెను.

ఏమనగా తెచ్చుకట్టి మాన్సూన్ రాయచూరు జిల్లా వరకు వచ్చే వరకు ఊపము అలసిపోవుచున్నది. అన్ని జిల్లాలకంటె యీ జిల్లాలోనే యెప్పుడున్నా వర్షము చాలా తక్కువ. ఈ మృగశిరా కార్తినుండి పునర్వసు మధ్యకాలము వరకు (౧౫ జులై వరకు) రాష్ట్రములో [illegible] వర్షము పడినదో ప్రభుత్వము వారు కొలిపించి వ్రాయించి తెప్పించి తెలిపిన లెక్కలే వ్యక్తపరుచుచున్నవి. ఏట్లనగా. ఈ నెల పదేసు పూటలలో రాష్ట్రములో సగటున ౧.౧ అంగుళముల వానపడినది. అందులో ఒక్కొక్క జిల్లాలో ఇట్లుపడినది.

ఔరంగాబాదులో	౧౪ అం.	౪౮ పాళ్లు
బీదరులో	౧౨ ,,	౭౯ ,,
మెదకు	౧౧ ,,	౬౫ ,,
నిజామాబాదు	౧౧ ,,	౧ ,,
నాందేడు	౧౧ ,,	౧౭ ,,
రాయచూరు	౫ ,,	౮౪ ,,

అయితే అది యీ సంవత్సరమే యిట్లయ్యెనేమో అని అనేవారు క్రిందివిషయములను గమనించగలరు. ౧౩౫౦ ఫసలీ హైదరాబాదు ప్రభుత్వ నివేదికలో (ఇదే యిప్పటికి తుదినివేదిక) ఇట్లువ్రాసినారు. "ఎపటి అన్ని జిల్లాలలో బాగా సాగినవికాని క్షామ కేంద్రాలైన (Scarcity regions) రాయచూరు, ఉస్మానాబాదు జిల్లాలలో మాత్రము అట్లు కాలేదు. (పుట ౬౯)" "అన్ని జిల్లాలలో పంటలు పసందుగానే యుండెను కాని రాయచూరులో కొన్ని భాగాలలో మాత్రము అటుల లేకపోయెను. ఎందుకనగా! అక్కడ వర్షం తక్కువ కురిసెను" (పుట ౭౧) ఈవిధముగా రాయచూరు జిల్లాలో మొత్తము రాష్ట్రములోని జిల్లాలపైకి వర్షం చాలాతక్కువ అని యర్థమగుచున్నది కదా. క్షామముకూడా పలుమారు వచ్చుచున్నది. దాని ప్రక్కనుండు రాయలసీమకూడా క్షామకేంద్రమని ప్రసిద్ధి గాంచినది. రాయచూరు జిల్లాభూములు మంచిభూములు. అన్ని మంచివే కాని అల్లునినోట్లో శనిఉందిఅన్నట్లు అన్నిలక్షణాలు బాగానేయున్నవికాని వర్షాలు మాత్రమే లేవు. ఈవిషయాన్ని బందోబస్తువారు జమాబందివారు మాల్గుజారీ వారుఎప్పుడైనా బాగాగమనించినారా? భూమికొలతలవారు భూమితరంబందీ చేస్తారు. భూమి నల్లరేగడి. ఇంకేముందితగిలించండి ఉత్తమధారా అని వారనుకొంటారు. ఈభావాలకులోనై వారు అలంపూరు మున్నగు రాయచూరు తాలూకాలలో అత్యధికమగు పన్నును కొన్ని తావులలోను, అధికమగు పన్నును కొన్ని తావులలోను విధించినారు. అలంపూరు తాలూకాలోని కొన్ని గ్రామాలు (బ్రిటిషు) కర్నూలులోనికొన్ని గ్రామాల ప్రక్కప్రక్కనున్నవి. అట్టి గ్రామాలలో ప్రక్కప్రక్కనిభూముల పన్నులనన్నింటిని లెక్కించి చూడగా సగటుపైన అలంపూరులోని భూముల పన్ను కర్నూలులోని ప్రక్కని భూముల పన్నుకంటె రెండంత అధికమైయున్నవని తేలినది. ఈవిషయముల నన్నింటిని కొన్నియేండ్ల క్రిందట అలంపూరు తాలూకావారు మాపత్రికలో ప్రకటించి ప్రభుత్వములో మనవిచేసుకొన్నను ఏ మాత్రఫలితమున్నూ లేకపోయెను.

కథాసారాంశమేమనగా! రాయచూరుజిల్లాలోని వర్షాభావమువల్ల కలిగిన రైతుల యిబ్బందులను తొలగించుటకై క్రింది విధానములను వెంటనే ప్రభుత్వమువారవలంబించవలెనని మేము వారికి తెలుపుకొనుచున్నాము.

౧. భూమిపన్నులను తగ్గించవలెను. కర్నూలు బళ్లారిమున్నగు ప్రక్క జిల్లాలలోని పన్నులను విచారించి న్యాయమగుచో తగ్గించవలెనేకాని నిష్కారణముగా తగ్గించుడని మేమెన్నడును అనుటలేదు. కర్నూలు పన్నులకన్న అలంపూరు పన్నులు రెండంతలని నిరూపించుటకు మేము సర్వదా సిద్ధులమైయున్నాము.

౨. త్రాగుడునీటి వసతులు సర్. టాస్కర్ గారి పుణ్యాన ఈజిల్లాకు విశేషభాగము లభించినవి. ప్రభుత్వమువారు రాయచూరుటవునుకూడా గొట్టముల నీటి సప్లయికి ఏర్పాటు చేసినారు. కాని ఇంకను కొన్ని గ్రామాలలో నీటి వసతులు కలుగలేదు. అట్టివేవో ప్రజలను తెలుపుమని పత్రికలద్వారా కోరినచో తెలుపగలరు.

౩. వర్షము తక్కువైనందున తొందరగా పండు జొన్న ప్రత్తిమున్నగు ధాన్యాలను కనిపెట్టినచో వాటిని ఈ జిల్లాలలో విత్తనాలకుగాని విరివిగా సప్లయి చేయించగలరు.

౪. ఇది అన్నింటికన్న ముఖ్యమైనది. తుంగభద్రా ప్రాజెక్టు వచ్చునని ఆశించుటకు రాలేదు. ఏమైనా కృష్ణకు ఒక కాలువతీసి రాయచూరుజిల్లాలోని విశేషభాగాలకు నీటి సప్లయి యగునట్లు చేయవలెను. తెలంగాణాకు గాను కోట్లకొలది వ్యయంచేసి చెరువులు కట్టుచున్నారు. కర్ణాటకములో చేసిన యిరిగేషను అట్టివేవియు లేవు. అయితే కాలువలవలన రేగడి భూముల ప్రాంతానికి లాభముండదు. రైతులను నీరుతీసుకొని తరీ చేయుటకు ఏమాత్రమున్నూ బలవంతముచేయకూడదు. ఏ రైతైనా నీరుకోరితే వెంటనే నీరిచ్చినీటిపన్ను వసూలుచేయవలెను. క్షామస్థానము కాన వేసిన ఖుష్కీపంటలు ఒకటి రెండు వానలులేనందుననే వాడి ఫలించక చెడిపోవును. అట్టిసందర్భాలలో ఒక్కొక్క తాలూకాలో లక్షలకొలది విలువచేయు పంటలు మాడి నాశనమై పోవుచుండును. అప్పుడు నీరిచ్చిన ఆపంటలు పండి పోవును. ఈ సహాయమునకుగాను రాయచూరుజిల్లాలో ఒకటి రెండు కాలువలు (కెనాలుల) అవసరమున్నది. ఇది యుద్ధానంతరం చెప్పవచ్చును. ఇప్పుడు వినుట లేదంటూరేమో? అట్లైతే తెలంగాణాలోని ప్రాజెక్టులను ఆపి ఇది మొదలుపెట్టవచ్చునుకదా. ప్రభుత్వమువారికి మాకుతోచిన సూచనను చేసినాము. వారికీ విషయాలు తెలియకపోలేదు. ఇందలి సాధకబాధకాలుకూడా వారికే బాగా తెలియును. కావున ఉచితరీతి సహాయముచేయుదురని కోరుచున్నాము.

జాగీర్దారులుకూడా!

అధిక లాభాలపన్నును తప్పకుండా వేయండి అని జాగీర్దారుసంఘమువారు మొన్న సభచేసి ఏకవాక్యంగా అంగీకరించి ప్రభుత్వమువారితో మనవి చేసుకున్నారు. కాని అట్టిపన్ను నంతటిని బీదలసహాయార్థముగా ఖర్చుపెట్టవలెననివారు నిర్ణయించినారు ౧౯ జులై సోమవారమునాడు హైదరాబాదుశాసనసభ ప్రారంభమైంది. ఎంతోగడబిడకలిగించిన అలాపన్ను చర్చకుపౌరులుమున్నగువారుతండోపతండాలుగావస్తారనుకొంటె అచ్చట యెవ్వరున్నులేరు. ఎవరోపదిమంది పత్రికలవారు నల్గురుప్రేక్షకులు ఉండినారు. సభాప్రారంభములోనే జాగీర్దారుల పక్షముప్రతినిధులు సభలో లేరనియు వారినియెదు ఎన్నుకొనుటకు ఏర్పాట్లు ఘూ[illegible]రు చేయలేదనియు అందుచేత సభ కాజాలదనియు రాజా పన్నాలాలు గారాక్షేపించిరి. అందుపై సర్కారు యూరుజంగుగారు ఇట్లనిరి. "శాసనసభ నియమావళిలో సవాల జవాబులకు తావులేదు. అయినా చెప్పుతున్నాను. జాగీర్దారుల ఎన్నికలు జరుగకుంటే సభ కాజాలదని నియమాలలో లేదు. ఆటుతర్వాత సభప్రారంభమయ్యెను. జాగీర్దారుల ప్రతినిధులు వచ్చియుండిన అధికలాభాలపన్నుకుఅనుకూలంగా వోటుయిచ్చేవారన్నమాట. శాసనసభకు గౌ॥ ఆర్థికమంత్రిగారు అధ్యక్షతవహించిరి. నవాబులు రాజేలుఅయిన సభ్యులు బహుళముగా శాసనసభలోనుండిరి. ఇద్దరువకీల్లు ఒక పత్రికాధిపతి అందుసభ్యులైయుండిరి. కొన్ని చిల్లరఖానూనుల సవరణలుఅయినతర్వాత అధికలాభాలపన్ను శాసనము ప్రవేశపెట్టిరి. మౌల్వీ లియాఖతుల్లాగారు ప్రవేశపెట్టుచు కారణాలు తెలిపిరి. హోంసెక్రటరీగారైన మౌల్వీ ఫజలుల్లాగారు చాలాగట్టిగా తీర్మానమును బలపరిచిరి-న అక్బరుయార్జంగుగారున్నూ జోరుగాబలపరిచిరి. రాజా పన్నాలాలుగారు దానిని ఖండించుచు ఈ శాసనసభ ప్రజాప్రాతినిధ్యము లేనట్టిదని తెలిపిరి. రయ్యతుసంపాదకులగు నరసింగరావుగారు శాసనమునకనుకూలముగా మాట్లాడిరి- ఇది సోమవారమునాటి చర్చ-

శ్రీఆయుర్వేద ధర్మవైద్యశాల (సికింద్రాబాదు-దక్కన్)

సికింద్రాబాదు [illegible] బజారుగూడెంలో స్థాపితమైన 'శ్రీఆయుర్వేద ధర్మవైద్యశాల'యందు జూన్ ౧౯౪౩వ మాసమున చికిత్సగావింపబడినవారిసంఖ్య ౪౦౧౯ అందు ౨౨౩ పురుషులు, ౧౩౩౭ స్త్రీలు మరియు ౧౫౫౯ శిశువులు.

శ్రీరామమూర్తి.

...

హైదరాబాదు కిషన్‌గంజులో [illegible] జులై (ఈదినం) సాయంకాలము ౬గంటలనుండి రాజా పన్నాలాలుగారి అధ్యక్షతలో సావిత్రీ న్యాపారశాల వారి కోత్సవము జరుగును. వినాయకరావు, నరేంద్రజీ, బూర్గుల రామకృష్ణరావు మున్నగువారు ఉపన్యసించుచున్నారు.

...

గ్రీసుకు జర్మనుసేనలు

చాలా జర్మనుపటాసేనలు, మాసిడోనియాకును, [illegible] గ్రీసుకును పంపించబడినవి. ఇవిసిసిలీపై బ్రిటిషుమిత్రమండలిసేనల దండయాత్రఫలితముగా జరిగినది.

విజ్ఞానవర్ధని.

● విచిత్రపాఠశాల

మాళవదేశమును ఒక భోజరాజు పాలించుచుండినప్పు డతడొక భోజశాల అను పేరుగల పాఠశాలను ధారానగరములో ఏర్పాటుచేసెను. అందు భర్తృహరికారికలు ఇతిహాస నాటకములు ౪౦౦౦ శ్లోకములవరకు నల్లనిపలకరాళ్ళపై శాసనాలవలె చెక్కించియుండిరి. అట్టి పలకలవద్ద విద్యార్థులు కూర్చుని పాఠాలు నేర్చుకొనుచుండిరి. ధారానగరాన్ని ముసల్మానులు గెలిచినప్పుడు దానిని ధ్వంసముచేసిరి. అచ్చటనే ఇప్పుడు కమాల్ మౌల్వీ మసీదు కలదు. అచ్చటిశ్లోకాల శిలాఫలకములు పరుపుబండలుగా మసీదులో ఇప్పటికిని కనబడుచున్నవి. కాని అక్షరాలన్ని అరిగిపోయినవి. క్రీ. శ. ౧౮౫౫లో దీనికిగతిపట్టెను.

● కలాల్ జాతి

మనదేశములో ఈడిగవారు అనేవారున్నారు. వారిప్పుడు గౌడులను బిరుదునామమును పెట్టుకొనుచున్నారు. దక్షిణమున మలయాళములో "ఇజవ"అను జాతికలదు: వారి వృత్తి కల్లుగీయుట. వారినచ్చట అంటరానివారినిగా జూచుచున్నారు. తెనుగుదేశమందును ఈడిగవారికి ఊరేగింపులందు గుర్రముసవారీలేకుండెను. ఇప్పుడు అన్నీ చెల్లుతవి లెండి! హిందీలోను ఉర్దూలోను ఈ జాతిని కలాల్ అని పిలుతురు. అట్లుచేపమి? పూర్వము హైహయులుఅను వంశమువారుండిరి. మారుపాశుపతశాఖవారు. శక్తిపూజకులు. మద్యమున్ను వారుగానుండిరి. వారినే కల్యచూర జాతి వారనియు అనిరి. కల్య=కల్లు చూర=సీయువారు లేక మద్యమునుచేయు వారు. దాని పర్యాయపదము కల్యపాల, దానిప్రాకృతంలేక తద్భవరూపమే కలాల: కల్యచూరులు తాము చంద్రవంశక్షత్రియులమని చెప్పుకొనిరి. ఈడిగగౌడులు కూడా తాము చంద్రవంశీయ క్షత్రియులమని ఇకతమ కులచరిత్రలో వ్రాసుకొనవచ్చును.

● ఆర్యసామ్రాజ్యము.

ప్రాచీనమందు ఆర్యులు ఇప్పటిసిరియానుండి సింధూనదివరకు ఒకకాలములో వ్యాపించియుండినట్లు కానవచ్చుచున్నది. ఇప్పటి మెసపటోమియా ప్రాంతమందు పూర్వము బాబిలీ (బాబిలోనియా) దేశముండెను. ఆదేశాన్ని ఆర్యులు గెలిచి ఒంపంన్నూ రేడ్లు రాజ్యము చేసిరి. వారు క్రీస్తునకుపూర్వము ౧౭౪౬ ప్రాంతమునుండి (1746 B.C) ఒంపంన్నూ పరిపాలించిరి. అప్పటికి [illegible] ముఖ్యదేవతలు సూర్య, వరుణ, ఇంద్ర, నాసత్యులు... ఈకారణముచేతనే మిట్టనీ-జాతి [illegible] బోగాజ్‌క్వోయిలోని శాసనములోకూడా (క్రీ-పూ. ౧౪౦౦ ప్రాంతములో) పై దేవతలను పేర్కొనినారు.

భూమి పన్ను వసూలులో న్యాయస్థానధిక్కారపు నేరము

(స్వ.వి.) హైదరాబాదు(దక్కన్). ౭-౧౦-౧౩౫౨ఫ.

నేడు అత్రాపుజిల్లా జిల్లా తాలూకాదారుగారు ఒకరివల్ల రావలసినభూమిపన్నుబకాయ వసూలు సందర్భములో అతనిపై న్యాయస్థానధిక్కారపు నేరముమోపి రూ౫౦౦ జుర్మానావిధించుట జరిగినది.

ఈజిల్లాలో చేరిన ఖైరతాబాదులో పాపిరెడ్డి అనువారు రూ౧౫౩౪-౮-౦లు భూమిపన్నును ౧౩౩౫ఫ.నుండి ౧౩౫౦ఫ.వరకు బాకీ యున్నట్లు ఒకసంవత్సరముక్రింద తహసీలుదారు తేల్చి, దాని వసూలుకై స్పెషల్ ఆఫీసర్ గారికి తెలిపినారు. స్పెషల్ ఆఫీసరువారు బాకీవసూలుకై పాపిరెడ్డిగారినిఅడుగగా, పాపిరెడ్డిగారు మ-ఘ.వ. నిజాంప్రభువుగారి రజతోత్సవసందర్భము ౧౩౪౬ఫ. వరకు ఉండే భూమిపన్నుబాకీలన్నియు రద్దుఅను ప్రసాదించిన ఆజ్ఞననుసరించి తనకు మాఫీఅయినది పోను ఎంతకట్టవలెనో కట్వారితో తాను లెక్కచూచుకొని చెల్లించగలననిరి. స్పెషలు ఆఫీసరుగారు అందుకు సమ్మతించకముందు బాకీచెల్లించి తర్వాత లెక్కచూడవలెననిరి. పాపిరెడ్డిగారు అంగీకరించలేదు. అందుపై స్పెషల్ ఆఫీసరు భూమిని,ఇల్లును జప్తుచేసి,వేలంపెట్టి, రెండు పాటలైనతర్వాత మూడవ పాటకొరకై అధికారమునకు తాలూక్దారు గారికి వ్రాసెను,

తాలూక్దారు ౧౩౫౨ఫ, అమర్దాదులో తేదిన స్వయముగా వేలముపెట్టెను.అప్పుడు పాపిరెడ్డిగారు ముందు రూ౫౦౦లు ఇచ్చెదననియు, బకాయలెక్క నుతేల్చుటకు గడువునీయుమనియు కోరిరి. తాలూక్దారు మొదటరూ౫౦౦లు చెల్లించి తక్కిన దానిని ఒకనెలలోగా చెల్లించునట్లును లేనిచో మొదటకట్టిన రూ౫౦౦లుకూడ పోగొట్టుకొనునట్లును వాగ్దానపత్రమును పాపిరెడ్డినుండికోరగా, అట్టి పత్రమీయబడెను-తర్వాత గడువురాకముందే పాపిరెడ్డిగారు బకాయనుచెల్లించుటకొరకు భూములను విక్రయించుటకై, తాలూక్దారుగారిఅనుమతిని ౧౩౫౨ఫ: అమర్దాదు[illegible] తేదిన పొందిరి. ఖమహారేవర్ నాడు నెలగడువుతీరును-౭మహారేవరునాడు పాపిరెడ్డిగారు భూమినిలోనేవాన్ని, ఇంకనువిక్రయసంబంధమైన పత్రికాప్రకటనమును ఆధారములుగచూపించి, ఆకొనేవారిచ్చిన రూ౪౦౦ లెక్కనుసమర్పించినమరి౧౫ రోజులగడువును కోరిరి- తాలూక్దారుగారు లెక్కనుతీసికొని గడువునియ్యక నాడేనాడు బకాయ చెల్లించవలసినదని పాపిరెడ్డిగారిని తొందరపెట్టిరి-పాపిరెడ్డిగారు అప్పుడు రూ౫౦౦లు పోను తక్కిన మొత్తమును చెల్లించబోగా, తాలూక్దారుగారిప్పుడెక్కడినుండివచ్చినది పైకముఅనిఅనిరి- అందుకు పాపిరెడ్డిగారు మెడమీదకత్తిపెట్టినప్పుడు ఎక్కడినుండియైనను తెచ్చి కట్టవలసినదేకదా యనెను- అందుకు తాలూక్దారుగారు జిల్లానాజింఅధికారములో ఆమాటను న్యాయస్థానధిక్కారము నేరమనుచు రూ౫౦౦లు జుర్మానావిధించిరి-పాపిరెడ్డిగారు, జుర్మానానుకూడ చెల్లించిరి.

[illegible] బాకీలున్నవా రెందరో కలరు. వారినుండి యేదే కారివ్యములో వసూళ్ళగుచున్నవా. అని ప్రభుత్వమువారు విచారించవలెను,

లిన్గులిన్గులోను, లియాన్గు-షానులోను అమెరికాతారి విమాన మాంపస్థానాలకు విమానాలను, పెట్రోలును చేర్చబడినవనుచు జర్మను రేడియో అమెరికావారి విమానదళము మరల జపాను భూమిపై దాడిచేయుటకు ప్రయత్నించుచున్నదని జాతైంగం తెలిపిన చెప్పినది.

ఓరుగల్లుజిల్లాకమిటీపై
దఫేదారు పరామర్శ

౧౦-౧౦-౫౨ నాడు ఓరుగల్లుజిల్లాకమిటీసమావేశము కాజీపేటలో శ్రీ నేదునూరి వీరరాఘవరావుగారియింట జరిగెను. కమిటీసభ్యులు రైలునుండిదిగునప్పుడు పోలీసుఅధికారులెవ్వరును వారిని పరామర్శచేసియుండలేదు. కాని దఫేదారుగారు ఆహ్వానకర్త యగు నేదునూరి రాఘవరావుగారి వేరావారింటికి విచ్చేసినసదయుల పేర్లు వారివిలాసములు వివరముగాచెప్పమనికోరిరి. రాఘవరావుగారు యింటికివచ్చిన ప్రతిఅతిథి పేరుకానీ విలాసముకానీయచ్చుట సభ్యతకాదనియు అట్టివి అవసరమనితోచిన వారినేఅడిగితెలిసికొనుట సమంజసమనియు సూచించిరి-పిదప రాఘవరావుగారిని దఫేదారుగారు ఒకనీంసర్కా రీపంపించిరి. దానినివారు జిల్లాకమిటీఅధ్యక్షులగు శ్రీయుత జమలాపురం కేశవరావుగారిచ్చిదుకునుంచిరి. కేశవరావుగారు సభ్యులపేర్లనిచ్చుచు నీచర్యపై అధికారులకు తెలుపబడుచున్నదిఅని వ్రాసిపంపిరి.

కొండపల్లి నరిసింహారావు

మెదకుజిల్లా ద్వితీయాంధ్ర మహాసభ

సదాశివపేటయందు ద్వితీయసభ ౨౩ ౨౪ మహరేవరు తేదులలో జరుగునని గోలకొండ పత్రికలో ప్రచురించబడుటయేగాక కరపత్రములద్వార వెల్లడిచేయబడినది, కావున చిత్తుతీర్మానములను పంపువారు ౧౯వ తేదివరకు “ఆహ్వానసంఘ కార్యాలయము, బచ్చువేంకటేశ్వరగుప్తగృహము, సదాశివపేట అడ్రసుపై పంపప్రార్థితులు.

తాలూకాలలోనుంచివచ్చువారినివాసమున కెవరకు బాధకలుగకుండునట్లు యోగ్యమగుస్థలములేర్పాటుచేయబడినవి తాలూకాలనుంచి యాంధ్రులధిక సంఖ్యాకులుగవచ్చేసి సభలో పాల్గొన ప్రార్థితులు.

బస్సులపైవచ్చువారు కీ.శే. తుల్జారాంగారి ధర్మశాలవద్దదిగగలరు. ధర్మశాల ముందరినుంచియే బస్సులుపోవును, సభామంటప మచటనే యేర్పాటుచేయబడినది.

బచ్చు వేంకటేశ్వరగుప్త హై. వకీలు
ఆ. స. ఆ

జివ్వ
కోజ్జాల కిరాజంతము

వీరయివరింట్లో సైనకాన్పుజరిగినప్పుడు౧౦౦రూపాయిలనుండి ౧-౮-౦ అణాలవరకు పన్నువసూలు చేయుదురు. మొన్నటిరోజునరామకోటియందు ఒక బీదరాలుకాన్పుకాగా అక్కడవీరు ప్రవేశించినారు. యిచ్చేవరకువదలమని తగాదాలు పెట్టుచుండిరి ఈకరువుకాలములో పయిసప్రుట్టుట చాలకష్టముస్నప్పుడు వీరికిచ్చేది ఎక్కడిది?

తెనుగుపిల్లలకు బళ్లకరువు

హైదరాబాదునగరములో తెనుగుపిల్లలకు తెనుగులో చదువుచెప్పించేబళ్లు చాలాతక్కువగాయున్నవి. మరాఠీపిల్లలకుండే సౌకర్యంకూడా వారికి లేదు ఎందరోతమతమ వీధులలో వీధిబళ్లు పెట్టుకొన్నారు. ఇదియిట్లుండ ఆడుపిల్లలఅవస్థ మరీ చెప్పరానిదైయున్నది. ట్రూప్‌బజారు హైస్కూలులో తెనుగుఆడుపిల్లలు, హిందువులుఎక్కువగా ఎందుకున్నారు. అక్కడిజీతాలు భరింపరానివికదా అయినావాటికే అందరుమూగుతున్నారు. ఈయేడు అక్కడకూడ చోటులేకపోయింది. నారాయణగూడలో ఉన్నతబాలికాపాఠశాలపెట్టినారు. కానిఅది కాచీగూడా నారాయణగూడా సుల్తాన్ బజారువారికే పనికివస్తుంది. తక్కినవారు తమపిల్లలనంతదూరం పంపజాలరు. తుదకుమిడిల్ బాలికల స్కూళ్ళు అయిదారైనాఎక్కువగా తెనుగుపిల్లల కుస్థాపించవలెను, బొగ్గులకుంటలో ఒక మిస్‌మానిగుస్కూలుఅనే మిడిల్ స్కూలుంది. దానిలోనివ్యవస్థ సరిగాలేదు. నిరంతరం అక్కడయెక్కువగానున్నది. ఫిర్యాదులను విచారించువాధులేరు. అచెవరో పిళ్లెమ్మగారలు వారిసొంతముబడివలె అయిపోయింది. ఇక ఏదీదిక్కులేక అక్క వెలుగుడేగలిఅన్నట్లు దానికిచుట్టుపట్ల వారు తమపిల్లల పంపుతున్నారు. కొందరిటీవల దానికి తమపిల్లలనుపంపుటకు ఆపివేసినారు. ఇక ఇప్పుడిప్పుడే సావిత్రీకన్యాపాఠశాల అనునది ఉస్మాన్‌గంజి వెనుక తలెత్తుచున్నది. ఈసంవత్సరం ౯వ ఫారంప్రారంభించినారు. క్రమంగా హైస్కూలు చేయనున్నారట. తెనుగుధనికులు, రాజులు, దొరలు, రాణీలు, దయతలంచి నగరంతెనుగు బాలబాలికలకు పాఠశాలలను స్థాపించవలెనని కోరుచున్నారు.

ఒక నగరాంధ్రుడు.

మ॥ రా॥ శ్రీ యిటుకేల వెంకట రాజేశ్వరరావు గారికి బహిరంగ లేఖ

ఆర్యా. ౨-౧౦-౧౩౫౨ వచ్చియున్న మామామగారు మొదలగువారు వుండుటకు అవసరమై గుంటిమల్లన్న సత్రములో ఒకగది మిమ్ముల నడిగియుండ సత్రముకేవలము బ్రాహ్మణుల కొరకైయేర్పడినదనియు బ్రాహ్మణేతరులకు అవకాశము లేదనియుచెప్పి తరువాత మద ఘావగర్వితమగు ఆ వాక్యములే కొందరితో అనియున్నారు. యీరీతిగా సత్రముస్థితిని మార్చప్రయత్నించుట యెంతవరకుసంచితో మీరేఆలోచించగలరు. యీ సత్రము విషయమై యిదివరకుజరుగుచున్న విధానమునకు విరుద్ధమగు యీమీఅభిప్రాయము సరిఅయినది కాదనియు యితరులహక్కులను ఆక్రమించునదియనియు మీకు తెలియబరచి నేటినుంచియైనను మనస్సును మార్చుకొన కోరుచున్నాను. సత్రము నకుతూర్పుభాగమున అంతట (తాలూకదారుసెలవుతో!) వేరుసెనగకాయ అద్దెకువేయించుటు, మిగిలి నగదులలో కొన్నింటిలో కొందరుబ్రాహ్మణులను స్థిరనివాసులచేసి మాటీబాటసారులకు ఆ స్థానములేకుండచేయుటఖానుట యెంత పుణ్యకార్యమో బాగుగ ఆలోచించుకొనగలరు. మరియుయీసత్రనిర్మాతకుతోడ్పడి ధనసహాయమొనర్చి నేఁడుయీ స్థిరరూపచిహ్నమేర్పరచిన దాతల అభిప్రాయమునకు విరుద్ధముగాజెప్పుట మంచిదికాదని మీకు తెలుపుచున్నాను. బ్రాహ్మణేతరులు అనగా కమ్మ, రెడ్డి, వెలమమున్నగువారలకు దేవాలయములలోనికివెళ్ళవచ్చునుకాని సత్రములలోనికి యెందుకు వెళ్ళగూడదు? హరిజన తురకలసమస్య అనగా వారికిమాత్రము యెందుకయివ్వగూడదని అడిగినారు. వారికియింతవరకు దేవాలయములలోచోటు యివ్వలేదు. కనుక మీరుయీవిషయములనుగమనించి యీక్రిందిప్రశ్నలకు జవాబు యివ్వగలరు.

౧. గుంటిమల్లన్న సత్రమునకుపు నియమావళి యేదిఅయినావున్నదా. వున్నచో దానికాపి నాకు యిచ్చుటకు వీలగునా? వీలయిన పంపించగలరు.

౨. యీసత్రము కేవలము బ్రాహ్మణులకొరకేయేర్పడినదా లేకమరియితరుల కెవరికైనా వీలున్నదా? వున్నచో యెవరికి?

౩. సత్రముముందర యెవరికి వీలున్నది వ్రాసి బోర్డుపెట్టిన యీజగడములురావు. బోర్డుపెట్ట కోరుచున్నాను,

శ్రీవారినుంచి దీనికి జవాబు కోరుచున్నాను.

ఇట్లు
కే. రంగయ్య.
వార్డన్ కమ్మహాస్టల్, ఖమ్మం.

హైద్రాబాదు సంస్థానమున ఖాదీ ఉత్పత్తి, అమ్మకము

అఖిలభారత చరఖా సంఘపు శాఖయగు మధ్యప్రాంత మహారాష్ట్ర చరఖా సంఘమువారిచే

అఖిలభారత చరఖాసంఘపు శాఖయగు మహారాష్ట్ర చరఖాసంఘమువారు జనవరి 1,1942 నుండి జూన్ 30,1943 వరకు ఈ క్రింద కనబరచిన ప్రకారము ఖద్దరుఉత్పత్తి జేసి అమ్మియుండిరి:—

కల్దారు లెక్కలో ఉత్పత్తి	
పెట్టుపల్లి	302010
జమ్మికుంట	147690
రేవానా	25590
దమాగాన్	44170
మొత్తము కల్దారు	5,19,460

కల్దారు లెక్కలో అమ్మకము	
హైదరాబాదు భండారు	66580
సికింద్రాబాదు	41670
ఔరంగాబాదు	26280
నాందేడు	38640
వరంగలు	30090
లాతూరు	19440
నిజామాబాదు	8700
కరీంనగరు	6460
మొత్తము కల్దారు	2,37,860

• ఈ సంస్థానమున నెల 1కి రు 75,000లు ఉత్పత్తి కాగా ఈ సంఘమువారు రాబోవుసంవత్సరము రు 3,36,500లు అమ్మకము చేయనిశ్చయించుకున్నారు.

ఇట్లు
సుల్తానుబజారు, దక్షిణ హైద్రాబాదు.
రామకిషన్ ధూత్.
కార్యదర్శి
ఖాదీప్రచారసంఘము

అంటీధాన్యము లను చాటుగా నిల్వజేసి పెట్టిన వాటిని తెలియపరచువారికి సంచికి ఒక రూపాయి గాబహుమానములను ప్రభుత్వమువారు ఇత్తురని తెలియుచున్నది.

... ...

3 సంఖ్యగల సర్కారిదుకాణము ముషీరాబాదు రోడులో రూ॥కు ౧౦ శేర్ల ఉప్పు అమ్మవలసినది బదులు ౩౹౦ చొప్పున అమ్మినందుకు దుకాణదారికి ౫౦ జుర్మానచేయబడినది.

... ...

హైదరాబాదు (దక్కన్) నగరములో రాంకోటునుండి కాచిగూడస్టేషనుకు క్రొత్తదారి పడుచున్నది. మధ్యవచ్చినగృహములను పడగొట్టుటకు నగరాలంకారశాఖ గుత్తామనిషి, కూలీలను పెట్టి కూలగొట్టుచుండగా కూలివారు రాంకోటిలో గోడలను పడగొట్టుచుండగా గోడలుకూలి, నలుగురు కూలివాండ్లు మరణించిరి. దిక్కులేని పీనుగులని పోలీసువారు పంచనామజేసి ౫రూపాయిలు యిచ్చి దహనముచేయించిరి.

... ...

గోలకొండపత్రిక మహారేవర్ ౫ వ తేదినాటి సంచికలో ప్రకటింపబడిన రామకోటిలోని మహంకాళి దేవాలయము విషయమైవచ్చిన వార్తలోని సత్యాసత్యములను గురించి హైదరాబాదు నగరంలో రాంకోటిలో శ్రీ భొజ్జంనరసింలుగారి అధ్యక్షతన ౯-౧౦-౧౩౫౨ ఫ. నాడుజరిగిన ఒకసభలో ఈ క్రిందివిధముగ తీర్మానింపబడినది.

(అ) ఈ దేవాలయము కురుమకుల పెద్దలు కట్టించినట్లు వ్రాసినారు. అదికేవలము పొరపాటు. వివిధ కాలములలో వివిధకులముల పెద్దలు ఇందులో భాగములను కట్టించి యున్నారు. కాని కురుమకుల పెద్దలు ముందరిభాగమును, ముఖద్వారమును కట్టించి ముఖద్వారమున "కురుమకుల దైవము" వారు కట్టించినట్లు వ్రాసిన శిలాఫలక ముఖద్వారముపైన వేసియున్నందున వలన విలేఖరికి ఆపోహకలిగియుండవచ్చును. కాని దేవాలయము ప్రత్యేకముగ ఒక కులమునకు చెందినదికాదు. ఆచరణలో కూడ దీనిని అన్నికులములవారు ఉపయోగించుకొనుచున్నారు.

(ఆ) దడవయి శివనాగయ్యగారు ఈ దేవాలయమునకు తమవశములో పెట్టుకొన్నట్లు విలేఖరి వ్రాసియున్నారు. అదియును యథార్థముగాదు. దేవాలయముపనులలో ఆయనయొట్టి జోక్యమును కలుగజేసుకొనరు. కాని కల్పిత ... మాట మాత్రము. ఇప్పుడు దేవాలయములో ఉన్న కమిటి దేవాలయము యొక్క ... యున్నది.

శ్రీ కుమ్మరి కాశవల్లయ్యగారు ఈ విషయమును మహంకాళి తరఫున దేవస్థానము నిర్వహణ చేయుచున్నట్లు విలేఖరి వ్రాసియున్నారు. కాని వారి నిర్వాహణ లేదు. ఈ విషయములో ఏవిధమైన ఆక్షేపణ ... జేసుకొనలేదని నిశ్చయముగ తెలియజేసెను.

ఈ తీర్మానమును పత్రికలకు పంపుటకు అధ్యక్షులవారికి అధికారమియ్యనైనది.

...

నిజాం రాష్ట్రాంధ్ర సారస్వత పరిషత్తు

కార్యనిర్వాహకవర్గ సమావేశము

౧౯ జులై ౧౯౪౩ నాడు సాయంత్రం ౬ గంటలకు రెడ్డిహాస్టలులో పైపరిషత్తుయొక్క రెండవ కార్యనిర్వాహకవర్గసభ శ్రీ లోకనంది శంకరనారాయణగారి అధ్యక్షతన సమావేశమైనది.

పాఠ్యప్రణాళికను సిద్ధపరుప నియమించిన ఉపసంఘమువారి ప్రణాళిక కొన్ని మార్పులతో అంగీకరింపబడినది.

ప్రస్తుతము గోలకొండపత్రిక, విభూతి, దక్కన్ క్రానికల్ మొదలగు స్థానిక పత్రికల సంపాదకులు తమపత్రికలద్వారా పరిషత్తుకు ప్రకటనాదిసౌకర్యముల నొసంగుదురు. గోలగొండపత్రిక నెలకుఒకపుట "విభూతి" నెలకు నాలుగుపుటలు పరిషత్తుకై వినియోగించును.

రాష్ట్రములోని యితరసారస్వతసంస్థలకు ఈ పరిషత్తుతో సంబంధము కలిగించుట ఆపేక్షణీయము గావున, సంవత్సరమునకు మూడురూపాయల కన్న తక్కువకాని మొత్తమును ఈపరిషత్తుకు చెల్లించు ఏసంస్థయైనను దీనితోసంబంధము కల్పించుకొనవచ్చును. అట్టిసంస్థ తమయొక్క ప్రతినిధిని పరిషత్తులో నుంచవచ్చును.

ప్రతి కార్యనిర్వాహకసభ్యుడు కనీసం ౧౦మంది సభ్యులను పరిషత్తులో చేర్చుటకు తీర్మానింపబడెను.

అనంతగిరిలో శ్రీ బీరారు యువరాజాగారు చేయనున్న క్షయాలయ ప్రారంభోత్సవము కొన్ని అనివార్యములగు కారణాలచే ప్రస్తుతం ఆగిపోయింది.

... ...

హైదరాబాదు శివగంజులోని శ్రీసావిత్రీ కన్యాపాఠశాలలో ఈ ఆషాఢ శు॥ ౧౨ సోమవారంనాడు ౫వతరగతి ప్రారంభోత్సవమును శ్రీ జే లక్ష్మయ్యగారిచే జరిపించిరి. ఆసందర్భమున సభకు శ్రీకొత్తూరి శీతయ్యగారధ్యక్షతవహించిరి. శ్రీకృష్ణస్వామి ముదిరాజ్, రాజాబహాదర్ వెంకటరామారెడ్డి, రాంకిషన్ ధూత్, బాబాపూరణ్ దాస్ గార్లుఉపన్యసించిరి. అధ్యక్షులవారు రూ ౧౦౦౦లు దానమిచ్చిరి.

ఈ బడిలో నారాయణగూడెంలోని బాలికల ఉన్నతపాఠశాలవారి ఏర్పాటుప్రకారము పాఠ్యగ్రంథములుండును, మొదట మాతృభాషతర్వాత ఇంగ్లీషు, తర్వాత హిందినేర్పించబడును చదువు ఉచితముగనుండును.

ఈ పాఠశాల ప్రథమవార్షికోత్సవము ౨౬ జూలైనాడు సాయంత్రము ౬ గంటలకు శివగంజు మైదానములో రాజా పన్నాలాల్ గారి అధ్యక్షతలో జరుగును.

... ...

చిక్కడపల్లిలోనుండు 33సంఖ్యగల సర్కారిదుకాణములో బియ్యముతక్కువ తూచినాడని నేరముపై అయిదురూపాయిలు జుర్మానచేసిరి.

... ...

నిజాంరాష్ట్ర మున్నూరుకాపుయువకమండలి వార్షికసమావేశము మహారేవరు౧౩వ తేది హైద్రాబాదునగరములో గౌలిగూడెములోని సుబేదారు నారాయణరావుగారిగృహమందుజరిగినదిఅందులో ముఖ్యమైన తీర్మానమును శ్రీయుత. ఏ.ఆర్ బాబయ్యగారు పెట్టిరి.

ప్రతిసంవత్సరమునకు బాలబాలికలకు ఇచ్చుచున్న విద్యార్థివేతనములు, పుస్తకములకుకీడు చందాలు పోగుచేసియివ్వబడుచున్నది. దానికిబదులు ౫వేల రూపాయిలు వసూల్ చేయుటకు ఉపసంఘము ఏర్పాటుచేసి మూడుమాసములలో వసూల్ చేసి దానివడ్డీ వలన ప్రతిసంవత్సరము బాలబాలికలకు వేతనములు, పుస్తకములు యివ్వబడుటమంచిద నితీర్మానముఅందరును ఆమోదించిరి వసతిగృహమును ఉపసంఘము ఏర్పాటుగావించి వారిసలహాప్రకారముజరుపుటకు తీర్మానించిరి క్రొత్త ఎన్నికలలో యిదివరకున్న అధ్యక్షుని ఉపాధ్యక్షుని యెన్నుకొనిరి. సభికులను ఆయామహల్లాలనుండి ఎన్నుకొనిరి.

... ...

హైదరాబాదుమునిసిపాలిటి ౧౯౪౩. ౫-౩౦ తేది వరకు హాలీసా. ౯౩౧౧౫౭-౧౧-౯లు, కల్దారు రూ౧౧౭౭౧౬-౧౪-౬లు ఒకటేసారియిచ్చుమొత్తము వల్ల వసూలయ్యెను. నెలనెలవాయిదాలవల్ల వసీ... కల్దారుతీరువా ...౧౧.౫లు వసూలయ్యెను. ఆ యిచ్చినవల్ల ఆనాటివరకు మొత్తమువసూలైన హాలీసా. ౧౧౦౫౬-౭-౪-౧ కల్దారు రూ౩౧౧౧౭౩౭-౩-౧౧లు, అతర్వాత ౧౯-౭-౧౯౪౩ నాటివరకు వసూలు అయినదానిని కలుపగా హాలీసా.౧౧౩౧౫౮-౧౩-౧, కల్దారు రూ. ౩౯౭౫౩౧-౯-౫ అయినది. ఇందులో హాలి రూ ౧౬౫౩౩-౫-౭, కల్దారు ౩౬౭౦౭౩ ౧౩-౪ లు ఖర్చుచేయబడినవి. మిగత పైకము బ్యాంకులో నున్నది.

... ...

ముల్కీ భాషలపై శ్రీ ఫాసిస్టు విధానము

హైద్రాబాదు ప్రభుత్వ విద్యావిధాన ఖండన

హైద్రాబాదు ప్రజావిద్యా మహాసభయొక్క కార్యకారిణీసభవారు అయిదుగంటల కాలము ఆలోచించి ౧౦-౭-౪౩ నాడు ఈక్రిందివిధమైన తీర్మానమునుచేసి ప్రకటించుచున్నారు;—

హైద్రాబాదు ప్రభుత్వమువారు విద్యనుగురించి అవలంభించుచున్న విధానమును ఈసభవారు చాలాశ్రద్ధతోపరికించినారు. ఫాసిస్టువిధానముతో నున్నదనియు చెప్పవలసివచ్చినది. లోయర్ సెకండరీలోను, హైయ్యర్ సెకండరీలోను బాలురమాతృభాషలో చెప్పవలసియుండెను, హైద్రాబాదు ప్రభుత్వమువారు తరచుగా డప్పులుకొట్టుకొనుచుందురు మేమొకహిందూస్థాని విద్యాపీఠాన్ని స్థాపించినామనియు కళాశాలలలోగూడ బాలుర మాతృభాషయందే విద్యచెప్పించవలయు ననియు ప్రగల్భములు పల్కుచుందురు. కాని ఉర్దుమాట్లాడని తమప్రజలందరు తమమాతృభాషలలో విద్య కోరినప్పుడు ముల్కీభాషలలోవిద్యను ఉన్నతతరగతులలోయిచ్చుటలేదు. అనేకసంస్థలు ఈవిషయమును ప్రభుత్వముతో మొరపెట్టుకొనెను శాస్త్రసచింతజేసిప్రభుత్వముచేసిన ఉత్తరవులింకించి చింతించినారు. ప్రజలమాతృభాషలవిషయమునను మరి సంస్కృతివిషయమునను ప్రభుతముచూపుచున్న నిరాదరణ అత్యంత విచారకరమైయున్నది. ౧౮౦౦౦౦౦లక్షలమందిలో ౧౫ లక్షలమంది ఉర్దుమాట్లాడువారు ఇంగ్లీషురాజభాష అయ్యుండని బ్రిటిషుప్రభుత్వమువారు దీనిలోజనులకు విద్యచెప్పించిరి. కానితుదకు గ్రహించి సవరించిరికాని హైద్రాబాదులో ఉర్దూకళాశాలలలోకూడ సపూర్ణస్థానమిచ్చినను ముల్కీభాషలకు ఉన్నతతరగతులలోనైన స్థానమిచ్చుటకు సహించుటలేదు.

ప్రజావిద్యామహాసభయందు ప్రాంతీయమహాసభలు ఏకవాక్యముగా మూడుమండలముల యొక్క ప్రజలభాషలకుస్థానమియ్య వలయుననికోరిరి. నాలుగుభాషలలో విద్యచెప్పించుట ప్రభుత్వముతోకానిపనికాదని ప్రధానమంత్రిగారు ఒకఅల్పమగు ఆక్షేపణమునుచేసిరి. కాని ప్రక్కనుండు బ్రిటిషిండియాసూబాలలోచేయుచుండినపద్ధతిని వారుగమనించకపోయిరి ప్రభుత్వానికి ముల్కీభాషలసహాయ్యము లేమియుసరిపడదని స్పష్టమైనది.

ప్రజలద్రవ్యమును ఒకఉర్దూపైననే విరివిగా వ్యయముచేసి ప్రజలకోరికలను నిరాదరణ చేయుట నిరంకుశప్రభుత్వమునకే తగినది.

ఇంతవరకుచేసిన సత్రమాందోళన పద్ధతులన్నియు వ్యర్థమయినవి. జనులకోరికలు అరణ్యరోదనములయినవి ప్రభుత్వమువారు యీవిధానమునుద్దుకొనియితరభాషలవృద్ధిని నాశనముచేయుటయేగాక వారిసంస్కృతిని నాశనముచేయునట్టిదై యున్నది. ఇప్పటిసంతతివారు దీనినినిరోధింపకున్నముందుసంతతివారితోడ వీరుగొప్పదోషమును చేసినవారగుదురు. ప్రభుత్వమువారు తమవిధానమును మార్చుకొనన్నచో ఖాన్గిబళ్ళనన్నిటిని మూసివేయవలయునని కోరుచున్నారు.

ఆర్యభజనీడగు జోరావరుసింగు ఉద్వాసన

హైద్రాబాదులో మతజాతీయగానములు చేసి ఆర్యసమాజసభలలో ఉత్తేజము కలిగించుచుండిన సుప్రసిద్ధ గాయకశిఖామణియగు జోరావరుసింగు గారు మద్రాసునివాసులు. అతడు మతకల్లోలాలు కలిగింపవచ్చుననియు హైద్రాబాదుప్రభుత్వముపై బ్రిటిషుప్రభుత్వముపై జనులలో ఆసహ్యముపుట్టించుచున్నాడనియు తలచి హైద్రాబాదుప్రభుత్వము వారతనిని ౯పసందుకాని పరదేశి క్రింద జమకట్టి బయటకు పంపివేసినారు.

... ...

నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభయొక్క హైదరాబాదుజిల్లాసంఘముయొక్క కార్యకారిణీసంఘము మహారేవరు౧౩తేది సాయంకాలము ౬గంటలకు శ్రీసింగంశెట్టి వెంకటస్వామిగారి అధ్యక్షతన సమావేశమై ఆంధ్రప్రాంతీయ హిందూ మహాసభకుపోయిన దత్తాత్రేయశర్మ, టి.వి రామయ్యజోషీగార్లనుండి వచ్చినసమాధానములను ని.రా.ఆంధ్ర మహాసభ స్థాయిసంఘకార్యాలయమునకు పంపుటకు తీర్మానించెను. ఆసమాధానములో, శర్మ, జోషిగారలు డాక్టరు మూంజేగారువచ్చియుండినందున చూచుటకును, వారిఉపన్యాసమును వినుటకునుపోతిమే గానిమహాసభకార్యక్రమములో పాల్గొనుటకై పోయియుండలేదనియు, తాము ఆ మహాసభలో సభ్యులముకామనియు తెలుపబడినది. దిన్నెనిమామిళ్ళను, ఏకవర్గ ప్రణాళికను సిద్ధపరచి ఒకవారములోగా జిల్లాలో ప్రవేశపెట్టుటకు తీర్మానించబడెను. గోలకొండపత్రికను ౬ నెలలకు చందాకట్టి తెప్పించుటకును, రూ ౫౦లు ఫర్నిచరు కొనుటకును తీర్మానించబడినది.

... ...

వెరివెంగళప్ప కవిలెకట్ట

హైద్రాబాదు రాష్ట్రములో పల్లెలనుండి కూడా కోళ్ళను కోడిగుడ్లను విరివిగా కొనుచున్నారు. చాలా పెద్ద పెద్ద బుట్టలలో ౧౦౦ వరకు ఒక్కొక్క బుట్టలో కోళ్ళను పార్సిలుచేసి రాష్ట్రము బయటికి దినమున్నూ పంపుచున్నారు. ఈవిధముగా ఒక సంవత్సరమునుండి జరుగుచున్నది. హైద్రాబాదు నగరములో మూడు పైసలకొక కోడిగుడ్డు దొరికేది. ఇప్పుడు ౫ పైసలకొకటైనది, కోళ్ళధర విపరీతంగా పెరిగిపోయినది. పల్లెలనుండి ఇదేమాదిరి రవానా అవుతూవుంటే ఇక కోడికూత వినేది అబద్ధం. పోతే ఎట్లు తెల్లవారుతుందో యేమో! పూర్వం గద్వాలసంస్థానంలో ఒక పల్లెనుండి తల్లాధివాడు రాజాగారి దేవిడీవద్దకు ఘనరాత్రివేళ పోయి కూతలు పెట్టెనట. రాజుగారెంత తొందర పనియుంటే యిట్టివేళ వాడు వస్తాడు అనుకొని స్వయంగా లేచివచ్చి వాన్ని విచారించినారట. అయ్యా, మాఊరిరెడ్డి కన్నుమూసినాడు అన్నాడట. ఓరీ! ఇంతమాత్రానికే ఇంతరాత్రిలో ఎందుకు వచ్చినావు అన్నాడు రాజుగారు, ఇప్పుడెంత పొద్దు యుందబ్బా మారాజా అన్నాడుతలారి. "కల్లు తాగినావా సగంరాత్రిఅయినసంగతి తెలియదా నీకు" "అట్లనాదొరా మావూర్లో ఒక నెలదినాలనుండి కోడికూసేదిలేదు. తహసీల్దారు తాలూకాదారు అన్నిటిని గుడ్లతో సహా సాఫుచేసినారు. ఇప్పుడు మేము చుక్కలు వెలిగితే పొద్దుగుర్తు పెట్టుకొంటున్నాము. ఆచుక్కలను ఆమారాజులు తీసరు లేకుంటే అవికూడా మాయంఅయ్యేవి. అప్పుడు గుడ్డగూబలను సాకుకోవలసిందే! మావూర్లో చుక్కల మెరుగులువిని తెల్లవారిందని అనుకొని పరుగునవస్తిని దొరసారూ!" అని ఒక చిన్న వ్యాఖ్యానం జోడించినాడు తలారి. దొరవారికి దేశంస్థితిగతులు ఆతలారినని హాస్యప్రసంగం మూలాన తెలియవచ్చిందట. అప్పుడు మళ్ళీ కోళ్ళను నిషేధించుట్ల కట్టుదిట్టములు చేసినాడట. ఈవెర్రివెంగళప్ప మొరవిని హైద్రాబాదు ప్రభుత్వం వారుకూడా కోళ్ళను గుడ్లను రాష్ట్రంబయటికి ఎగుమతి కాకుండా ఆపివేస్తే వారికిపుణ్యంవస్తుంది

... ...

మరొకమాట, ఎద్దుల ఆవుల ఎనుముల పోతుల ధరలు మూడింతలు పెరిగిపోయినవి. అవి విశేషంగ హైద్రాబాదు సికింద్రాబాదు నగరాలలోనే దినమున్నూ స్వాహా అవుతున్నవని అనుకొంటున్నారు. మంచి మంచి పశువులుకూడా సాహెబులకిందికే చెల్లుబడిఅవుతున్నవట. పూర్వం కోస్తుండిన సంఖ్యకంటే ఆరువంతలు ఎక్కువ అవుతుందని అంటున్నారు. దీన్నిగురించికూడా ప్రభుత్వంవారు స్పష్టంచేయవలెను.

... ...

ఎక్కడచూచినా బట్టలకరువున్నది. మొన్న నావద్దకు ఒక కోమటిదొర వచ్చియుండెను. వాళ్ళను దొరతనమంటే కొట్టివేస్తారట. ఆదొరవారు ఒక గోచిబట్టమాత్రం పెట్టుకొని ఉండెను. "ఏమిదొరవారూ! ఇంతగొప్పవేషమున్నదే. మరి మీరుగోచీ పెట్టుకున్నారు. జంధెము వేసుకొన్నారు. జంధెము వేసుకొన్నారు కాని పైన పెల్లాకాని అంగీకాని లేదేమిఅని అడిగితే ఈగోచికూడా మీపట్నాలలో తిరుగబట్టి కట్టుకొన్నాముఅని అన్నారు. అట్లైతే మీరుఉండేబస్తీలో అవస్థలో ఏమికట్టుకొంటారు అని అడిగితే మాఆడువారుకాని మగవారుకాని అడ్డాకులుఅనే కోకానకంటే పెద్దగాఉండే ఆకులను రెండుతీసుకొని వెనుకఒకటి ముందొకటిపెట్టి నారతో కట్టుకొంటాము. మాయీఆకు డ్రెస్సును దినానికి రెండుమారులు మార్చుతాము. రాత్రి రెండుఆకులు. పగలు రెండాకులు. అంతే ఇంక మాకు వేరే ఆచ్ఛాదనయేమియున్ను లేదు"అని అన్నాడు. ఈబట్టలకరువుకాలములో అడ్డాకుల డ్రెస్సు బహుబాగా ఉంటుందని అనిపించింది పైగా చాకలివానిపీడ వదల్తుంది. సబ్బులు, సోడాపాడి ధరలు పెరిగినవి. కాబట్టి రెండుంతలుపూటాపూటలు పైకంయిస్తేనేకాని ఉతుకముఅని మోడీవేసుకొని వసూలుచేస్తున్నారు. అక్కడికీ కన్ని వారికిదయరాదు. వారికెంతకోపమో యేమోకాని ఎంతకొత్తచీరలైనా ధోవతులనైనా బట్టలైనాసరే నాలుగు ఉతుకులలో మెత్తగాచేసి ప్రతిబట్టకు నాలుతావులలో చిల్లులు నాలుగు కోతలు పెట్టుకొనిఅందించి పోతున్నారు. మిల్లుబట్టలపసకూడా అంతే ఉన్నది. రెండునెలలలోపలనే బట్టలు చినుగుటకు మొదలుపెట్టును మూడవనెల దాటేవరకే మరొకవస్త్రము కొనవలెను. లేకుంటే మానంపక్కెట్టు కానరాదు. ఇప్పుడు కొందరు నాయకులు అర్ధగుడ్డలకు దిగినారు. బాజీకిషన్ రావుగారు ఇదివరకే దాచుకోకుండా వినండి సోదర సోదరీమణులారా! నేనుగోచిపెట్టి లుంగీ కట్టుకొంటున్నానుఅని ప్రకటించినారు. కాని వారికన్నమించి ననాయకులు బయటికిపోయినప్పుడుమాత్రం మంచిసోమ్మిని కట్టుకొని యింటికివస్తూనే చినిగిన దోవతిని రెండు గాచించి అర్ధగుడ్డగా కట్టుకొనుచున్నారు. తెనుగువారు అటువారిని వెక్కిరించుతారు. వారిఅర్ధగుడ్డలను వెక్కిరించుతూ ఉండిరి. మరియిప్పుడేమంటారు, వారిసందేశమూరదృష్టి త్రికాలజ్ఞానం మనకులేకపోయిందికదా!

———

ఇటాలీయులకు చర్చిలు, రూజ్వెల్టుగారల హెచ్చరిక

జూలై ౧౭ తేదీనయము అల్జియర్సు రేడియోస్టేషనునుండి యిటాలీయప్రజలకు చర్చిలు, రూజ్వెల్టుగారల సందేశము ఒకటివినిపించబడినది. అందులో ముసోలినిహిట్లరు పక్షానచేరి యిటలీనియుద్ధములో దింపినందువల్లనే ఇపుడు బ్రిటిషుమిత్రమండలి సేనలు ఇటలీమీదికివచ్చుచున్నవనియు అందువల్ల ఇటాలీయప్రజలు ముసోలినినున్నగు ఫాసిస్టునాయకులనుత్రోసివేసి ఆయుధవిసర్జనగావించి బ్రిటిషు మిత్రమండలివారికి లోంగిపోనిచో ఇటలీనాయకులు జరుగబోవుయుద్ధములో వారలసేనలు వృథాగా మరణించవలసియును హెచ్చరిక చేయబడెను. ఈహెచ్చరిక అంత్యసందేశమాయని రూజ్వెల్టుగారిని పత్రికలవారలు జూలై ౧౭ తేదినఅడుగగా వారుఅవునని ఒప్పుకొన్నారు.

ఈసందేశమునకు జవాబుగ జూలై ౧౯వ తేదిన రోంరేడియోలోచెప్పిన దేమనగా ఇటాలీయులు ఇపుడు ఈబ్రిటిషువారిమాటలువిని లొంగినను, అంతటితోవారికి సుఖమురాదనియు, వారలను జర్మనుసేనలతోపోరాడుటకై బ్రిటిషువారు నిర్బంధించగలరనియు, కాబట్టి బ్రిటిషు - రితోనే ఇప్పుడుపోరాటి మరువునిలుపుకొనుట మంచిదనియు సలహాయొసగబడినది.

ఇపుడుఫ్రాన్సుఆగ్నేయభాగమునుండి ఇటాలీయసేనలు తొలగించబడుచున్నవి.

సిసిలీలో మిత్రమండలి ప్రభుత్వము

సిసిలీలోదండయాత్రను నడిపించుచున్న ప్రధానసైన్యాధికారియగు ఐసెన్‌హోవరుగారు జనరల్ ఆలెగ్జాండరుగారిని సిసిలీగవర్నరుగా నియోగించినారు. అలెగ్జాండరుగారు మిలిటరీపరిపాలన నేర్పాటుచేసి బ్రిటిషుపక్షసేనలాక్రమించియున్న ప్రదేశములలోజరులు ఈమిలిటరీప్రభుత్వపు ఆజ్ఞలనుపాలించుచు వాటికివ్యతిరేకంగా నడువరాదని శాసించినారు

సంయాకు ఉస్టేటుల దానము

జపానువారు సయాంకు బర్మాలోను మలయాలోనుకుండు ఉస్టేటులను ఇచ్చివేసినట్లు ప్రకటించినారు. ఈ రహస్యముయొక్క అంతరార్థమును లండనులోనుండు సయాం స్వాతంత్ర్యోద్యమ ప్రతినిధియగు మణిసానాసేన్‌గారు జులై౨౧వతేదిన రూటరుప్రతినిధికి వివరించుచు సయాంలో ప్రజలలో అసంతృప్తి ఎక్కువగానున్నదనియు, దానిని తొలగించుటకై జపానువారు ఆఉస్టేటులను ఇచ్చినారనియు, అయితేఆస్టేటులలో బర్మాలోనివుండును అతివరిద్రములైనవగుటవల్ల సయాంకు ఆదాయము లేగాని లాభము కాదనియు, మలయాలోని నాలుగుస్టేటులలో తగరము, రబ్బరు చాలా తక్కువగా దొరకుననియు, ఆకొరతకొద్దిపాటిని బయటికి లాగుటకు కావలసిన పెట్టుబడికి సయాంగారికి ధనములేదనియు, అందువల్ల ఇదివరలో ఈ స్టేటులను సయాంవారు బ్రిటిషువారికి ఇచ్చివేసినపుడు ఎట్టి విచారమునుగాని పొందియుండలేదనియు చెప్పిరి.

ఇటీవల జపానీయప్రధానము త్రిజోజోగారు సయాముకుపోయియుండినది సయాంలో అసంతృప్తినితొలగించుటకై అయియుండును నమకొనుచున్నారు.

———

ప్రకటన

చిత్తనూరురంగమ్మ జొజెవెంకటేశం సాకిన్ దేవరకొండ యింటిపేరుగల ముగాఅందరకు తెలియజేయుట ఏమనగానాభార్తయగు వెంకటేశంగారు వయస్సునపెద్దవారై మతి చాంచల్యము కలిగియుండుటచే అల్లుడగుశిలా వీరయ్యఅనువారి దుర్బోధలవల్ల, దేవరకొండయుందలి మాయిండ్లను అమ్మప్రయత్నము చేయుచున్నారు. మాకు ౮ సంవత్సరముల వయస్సుగల ఒక కుమారుడున్నాడు. అతనినిఅన్యాయము చేయవలెనను దురుద్దేశముతో యీపనిచేయుచున్నారు. గనుక యీయిండ్లను ఎవరును నాయిష్టములేనిది విక్రయించుకొనగూడదు. అట్లుచేసిన యెడలఅది చెల్లనేరదు పైగాఅందువల్ల మాకగు నష్టమునకు బాధ్యులగుదురు

యిట్లు,
చిత్తనూరు రంగమ్మ

చందా వివరాలు
సంవత్సరము చందా 6 హాలి రూపాయలు
ఆరు నెలలకు „ 3-౧౦-౦ „
బ్రిటిషిండియాలో సం॥చందా కల్దారు
విడి పత్రిక ౦-౧-౭
పాత పత్రిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISEMENT

Volu 18 — No 2[illegible] | Published on every Monday and Thursday Hyderabad Dn | 26-7-1943

దేశములో అభివృద్ధి నిరోధక పక్షములు

డాక్టర్ ఖాన్ సాహెబు గారి హెచ్చరిక

పెషావరు. జులై ౧౧

నిన్న రాత్రి తమ్మక్ మండిలో సరిహద్దు రాష్ట్ర కాంగ్రెసు సమితియొక్క అధ్యక్షుడగు ఖాన్ అలీగుల్ ఖాన్ గారి అధ్యక్షతన జరిగిన ఒక సభలో డాక్టర్ ఖాన్ సాహెబుగారు ఉపన్యసించుచు దేశ నినాదము జనులని వివేకమును గోల్పోవలదని యు, తమకు (అనగా కాంగ్రెసు వారికి) ఏ రాజకీయ పక్షముతోగాని విరోధము పెట్టుకొనవలెనని లేదని యు, కాని దేశములో అభివృద్ధినిరోధక శక్తులు ప్రత్యక్షముగగాని రహస్యముగగాని పాటుపడిన, పాటుపడుచున్న, ఏపక్షరుగాని, సంఘముగాని దేశమునకు శత్రువులు కాబట్టి వారలతో తమకు విరోధము తప్పదనియు చెప్పిరి.

ఇటీవల సరిహద్దు రాష్ట్రానికి వచ్చిపోయియుండిన అమెరికనుజర్నలిస్టు అగు మాంచూసు రాబర్టు అనువారితో తాను మాట్లాడియుంటిననియు, అపుడు వారు కాంగ్రెసు సాధించ [illegible] ఆశయము సరియైనదని గట్టిగా నమ్మినట్లు తెలిసె ననియు, ఆజర్నలిస్టు అమెరికనుప్రజలు భారతీయుల యెడ సానుభూతిగలిగియుండినట్లు ఒప్పుకొనె ననియు చెప్పిరి.

ఇపీపకీరు నాజీగూఢచారులకు నాయకుడు!

ఇండియావాయవ్యోత్తర ప్రాంతాలలో అనేక [illegible] అల్లరులకు కారకుడైన ఇపీపకీరు ఈ స్వతంత్రకొండజాతులకు, వారినాశ్రయించిన జర్మను గూఢచారిదళాలకు నాయకుడుగావుంటున్నాడు. బ్రిటిషు పాలనములో మహమ్మదీయులు పొందుతూవున్నకష్టాలనుగురించి అనేకములైనతార్కాణాలను చూపుతూ, ఇపీపకీరును తీవ్రమైన బ్రిటిషు ద్వేషిగా అనాజలు మెచ్చివేశారు. "హిమాలియా రేడియో, అనుపేరుతో ఊరుపేరు లేకుండా వినవస్తూవుండిన ఆరేడియో కేంద్రం, ఇక్కడనుండే ఈజర్మనుల అధ్వర్యంనుండి పనిచేస్తు వున్నదని కూడా నిర్ధారణఅయిందని "నేషనల్ రెవ్యూ పత్రిక వ్రాస్తువుంది.

ఎడ్డిలామార్ ముద్దు

ఎడ్డిలామార్ అను హాలీవుడ్ తారముద్దులను అమ్మకపు చికాగోపట్టణం వచ్చినపుడు, ఒక వర్తకుడు, తనను ముద్దుపెట్టుకొననిచ్చినట్లు యితే ౭౫,౦౦౦ డాలర్ల యుద్ధబాండ్లుకొంటానని ఆమెకు తెలియపరిచాడు. ఇదిహాలీవుడునిర్మాతలను విస్మయపరిచింది. వెంటనేవారు "ముద్దులకు బుణపత్రాలను ముడిపెట్టడం అసహ్యకరంగా వున్నదని, యుద్ధబాండులను అమ్మడంలో ఆడవారిని ఉపయోగించడం నీచమని, తెలియచేస్తుతమ నిరసనను ప్రకటించారు. కాని ఎడ్డిలామార్ కు వారిపై అమితమైనఆగ్రహం కలిగి, "అమెరికన్ జాతీయతలమర్యాదలు తెలుస్తుంది. ఈనిర్ణయంఅంటూ మరి అసమ్మతిపై నిప్పు [illegible]

వైస్రాయిగారికి చియాంగ్ కెషేక్ గారి సందేశము

క్రొత్తఢిల్లీ, జులై ౧౯

వైస్రాయిగారు చియాంగుకెషేక్ గారికి పంపిన సందేశమునకు, చియాంగుకెషేకుగారు ఈ క్రింది ప్రతిసందేశమును పంపినారు:—

"ఉత్సాహమును గొల్పుచున్న మీ సందేశము [illegible]పూర్వకమైన కృతజ్ఞతను తెలుపుకొనుచున్నాను. చైనాయొక్కయు, ఇండియాయొక్కయు సేనలుకలిసి మనశత్రువైన జపాను సైన్యమును వెళ్ళగొట్టి, ఆసియాలో ఆక్రమింపబడిన ప్రదేశములను, అణచివేయబడిన ప్రజలను విముక్తి చేయు రోజుకై మనము ఎదురుచూచుచున్నాము. అప్పుడు మనకు శాంతియు, స్వతంత్రతయు ప్రాప్తించును. మంచి యిరుగుపొరుగు వారలవలె పరస్పరసహాకారము చేసికొనుచుండుటకు గల అవకాశములు [illegible] ప్రతిబంధములుగాని లేకుండ చేసినవారమగుదుము."

ఇండియాలో ఆహారసమస్య కారణం

ఎక్కువతినుటయని అమెరీగారనుట

బ్రిటీషుపార్లమెంటు కామన్సుసభయందు జులై ౧౪ తేదిన ఒకరడిగినప్రశ్నకు అమెరీగారుజవాబు నిచ్చుచు ఇప్పుడు ఇండియాలో ఏర్పడియున్న ఆహారపదార్థములసమస్యకు కారణము వ్యవసాయకులు ఒక్కొక్కరు తినుటలో ఎక్కువ ఆహారము తినుచుండుటచే ఆహారపదార్థములను విక్రయముచేయకుండ తమవద్దనే ఉంచుకొనుచుండుటయు, తినేవారలను ఇతరులను నిలువచేయుచుండుటయు ఇండియాలో అనేకప్రదేశములయందు సాధారణసమయములలో ఎక్కువగాపండేచోట్లనుండి అవసరమైన పదార్థములు తక్కువగాపండేచోట్లకు పోవుపద్ధతులు అనలేనివేయకుండుటలేదా ఎక్కడనైనపని చేయుచున్నను చాలదుర్బలముగా నుండుటయు అని చెప్పిరి.

సరిహద్దు రాష్ట్రపు క్రొత్త మంత్రివర్గపు చిక్కు

సరిహద్దురాష్ట్రపు శాసనసభయగు అసెంబ్లీలో సభ్యులగు సర్దార్ ఒబీదుల్లాఖాన్, నవాబుజాదా మహమ్మదు సముద్ ఖాన్ గారలు, ముస్లింలీగుపార్టీ సభ్యత్వమునువదలుకొని ప్రభుత్వ ప్రతికూలపక్షములో చేరినారు. వారినియుద్దేశించి ప్రతినిధి విచారించగా, ఈ రలుఇప్పటి మంత్రివర్గమునకు బలపరచువారలు శాసనసభలో అధికసంఖ్యలో లేరని రి. కాని లీగుపార్టీయొక్క నాయకుడు ఈసభ్యులనుండితనకు రాజీనామా లేఖ ఏమియు రాలేదని తెలిపినారు.

... ...

ఇదిఇట్లుండ బన్నూగ్రామప్రాంతమునకు సరిహద్దురాష్ట్రపు అసెంబ్లీలో క్రొత్తప్రతినిధిని ఎన్నుకొనవలసిరాగా, పోటీలోఅప్పుడక కాంగ్రెసు ప్రతినిధి యగు [illegible] పూస్సరాజుగారు పోటీలేకుండ ఎన్నుకొనబడినారు.

పటేలుపట్వారీల పరీక్షలు

హైదరాబాదురాష్ట్రములో పటేలు పట్వారీలపరీక్షలకు కూర్చునువారికి ప్రతిసంవత్సరము ఏ తేదులలో పరీక్షలు చేయుదురో వాటినినికరముగా చాలాముందుగా అందరికిన్ని తెలియునట్లు చేయవలెను. కేవలంపట్వారీలకేకాక పోలీసు మాలీ పటేండ్లకును ప్రతిగ్రామములో తెలుపునట్లుచేయవలెను. మరియు తెనుగుపత్రికలలో తెలంగానా వారికి తెలియునట్లు ప్రకటించవలెను. ఇప్పుడు చాలాగ్రామాలకు చప్రాసీలు ఈవార్తలను తెలుపనే తెలుపరు. తెలిపినా పట్వారీలసంతకాలు మాత్రము తీసుకొనిపోదురు. పట్వారీలకు పటేండ్ల స్వదేశాంకే తెలుపనే తెలుపరు. మరియు ప్రతి సంవత్సరం నికరంగా ఫలానినెలలో పరీక్షజరుగునను ఏర్పాటుండవలెను.

వై. వి. బాపురావు మొ॥

ఈ మహాదేవరు ౧౫ తేదిన చిక్కడుపల్లి యన్. యల్. నర్సింలు (కంట్రాక్టరు) గారియింటిలో ఆరుదఫలీయమహాసభ సాయంకాలము ౭గం. నుండి ౧౦గం.లవరకు యస్. ఆర్ బాబయ్యగారి అధ్యక్షత లోజరిగెను. వహాసభానియమాలు ఆమోదించబడినవి. పిమ్మట హైదరాబాదునగరంలో ఆరుంధతీయకులస్థుల అభివృద్ధికి తగినకృషి, ప్రచారము చేయుటకు ఒక ఉపసంఘము ఏర్పాటుబడినది. ఈ మహాసభ కార్యాలయము గోలిగూడెంలోనిచిక్కలగురుస్వామి ఎదుట లెవర్ హౌసులోఏర్పాటుచేయబడినది.

... ...

హైదరాబాదు ప్రభుత్వముచే [illegible] చెరుకుపంట నిపుణులగు టి. ఎస్. వెంకటరామన్ అనే సైర్ మున్శీని నియమించి క్రొత్తక్రొత్త పద్ధతులను ప్రవేశపెట్ట దలచినారట.

... ...

హైదరాబాదు శాసనసభలో భగీరా శాసనములను కొన్నిమార్పులతో [illegible] శాసనమును చేసిరి. అది కొంతకాలములో ప్రచారములోనికి రాగలదు.

... ...

ప్రజాభిప్రాయానికి విలువ?

అధికలాభాలపన్నును ప్రతిఘటించుచు రాజా పన్నాలాలుగారు శాసనసభలో ఇట్లు ఘాటుగా రష్టాడించివేసిరి.

అధికలాభాల పన్నునువేయుటపై ప్రజాభిప్రాయం బాగాఏర్పడింది. అన్నివర్గాలవారుకోరుతున్నారు. అని ప్రభుత్వపక్షీనవాదించుచున్నారు. ఒక్కసారి ప్రభుత్వం ప్రజాభిప్రాయానికివిలువయిచ్చేది నేర్చుకొని ఎంతకాలమైంది! తనఉద్దేశానికి అనుకూలంగాఉండినా ప్రభుత్వానికి ఆంధ్రమహాసభ ౬౦౦౦౦ సభ్యులతోకూడిన చండీమహాసభ అని వర్ణించుతారు. తమకునచ్చకపోయినా ఒక్కరేనిసం గతితెలియదా! గుసగుసగుసగుంచం గుండేరాగం అంటూ ఆరుమందిచేరి చేసుకొనేఅట్టి తెరచాటు గోష్ఠి కాదా!అని వెక్కిరించుతారు. కొందరు పెద్దమనుష్యులు ధనికవర్గంవారిని వెక్కిరించినారు–ఇదిచాలా గర్హ్యముగున్నది. చూచినారా ఇంగ్లాండులోను రష్యాలోను ఈత్రం.లా. పన్నును ప్రవేశపెట్టినారటనిఅంటారు — చిత్రంచెప్పుకొన్నాను–అయితేవారుచేసినట్లు హైదరాబాదుచేయవలసినదా? అట్లైతేఅక్కడి పార్లమెంటరీ సామ్యవాద విధానాన్ని దయచేసి ప్రవేశపెట్టరాదా? ఆమాట, మరొకసంగతికనుగొనండి–కేవలం [illegible] శాసనసభ. ఇంత.తు న్నారు– అసలముగా అధికారులేయున్నారు. తక్కినవారైనా ప్రజాప్రతినిధులా? కారు! ఇట్టిశాసనసభకుకూడా ఏమైనాఅధికారాలున్నవా? ఆయవ్యయఅంచనాను దీనిలోప్రవేశపెట్టి చర్చించిరా? దీనిపై ప్రశ్నోత్తరాలు జరిగినా? ఆబ్జెటులో ఏమైనా యిప్పుడు లోటు వచ్చినా? ఏదీఅలెక్కలచూపించండి మాశాఖలలోలోటువచ్చిందని అంటారు. ఎట్లు వచ్చెనో వివరించండి– ఒకవేళవచ్చినట్లయితే రెండుకోట్లు చిల్లరనిలువఉందికదా! దానినుండి లోటుకు సరిపెట్టుకోరు. ఈరాష్ట్రములో పరిశ్రమలు ఇప్పుడే తలెత్తుచున్నవి. నిన్నటివరకు కొన్ని పరిశ్రమలు నష్టముతోనడిచినవి, ఈ అ.లా. పన్ను. సర్వవిధాలా కూడనట్టిది. నేను దానిని ప్రతిఘటించుచున్నాను.

అధిక లాభాల పన్ను శాసనం అయింది

హైదరాబాదు శాసనసభలో ప్రవేశపెట్టబడిన అధికలాభాలపన్ను చిత్తుశాసనమును సభ్యులలో అధికసంఖ్యాకు లొప్పుకొనినందున అది శాసనమైనది. కాని దానిపై మ.ఘ.వ. నిజాం ప్రభువుగారి సంతకము కావలసియుండును. అంతవరకు అది అమలులోనికిరాదు. గత ఈతడవ శాసనసభలో ౩౯ చిత్తుశాసనాలు ప్రవేశపెట్టబడి నిర్ణయములు చేయబడెను. అ.దీ అ.లా.పన్ను శాసనం ఒకటి. ఇదొక్కదానినే ౮ దినాలు వరోరాపెహారిగా చర్చించిరి.

... ...

మహంకాళి ఉత్సవము

సికింద్రాబాదు గతవారము ఎప్పటివలెనే మహంకాళి ఉత్సవము రెండుదినాలు జరిగెను. నూర్ల ప్రాంతాలనుండి రైళ్ళలోకూడా జనులు వచ్చిరి. ఈయుత్సవములో పూర్వము గొర్రెలు దున్నలు కోళ్లు వేలకొలది బలియగుచుండెను. ఇప్పుడు ౫–౬ఏండ్లనుండి ఒక్కటికూడా తెగుటలేదు. ఈ సంవత్సరముకూడా సాత్విక పూజయే జరిగెను. దానికి ముఖ్యకారకులు మానవశీలా సమితివారు వారివలెనే యీమార్పు కలిగినది.

... ...

హైదరాబాదుప్రభుత్వ సమాలోచక సంఘములో ప్రభుత్వము వారిచే పసంద చేయబడి సభ్యులుగా నియామకమైన పెద్దలనందరిని ఒకవారంలోపల ప్రధానామాత్యులుగారు ఆహ్వానించి విందు ఇవ్వనున్నారని తెలియవచ్చుచున్నది.

... ...

మెదకుజిల్లా రంమవలఆంధ్రమహాసభ ౨౩-౨౪ మహాదేవరు తేదీలలో శ్రీ కిందీ శ్రీనివాసరావు గారి అధ్యక్షతలో సదాశివ పేటలోజరుగనున్నది.

... ...

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B. A., B.[illegible]